# సీఎం కేసీఆర్‌ది.. ప్రజా సంక్షేమ పాలన

- అన్నివర్గాలకు లబ్ధి చేకూరేలా ఎన్నికల మ్యానిఫెస్టో..
- అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా తెలంగాణ..
- మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత..
- ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, చిత్రంలో పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి , తదితరులు

చర్లపల్లి, అక్టోబర్ 16: దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తూ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్, రాధిక చౌరస్తాలోని పరివార్‌లో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, నియోజకవర్గం కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలతో రూపొందించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతి తెలంగాణ రాష్ట్రం సాధించిందని అన్నారు. గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో లేని పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అన్ని వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకున్నారన్నారు. ముఖ్యంగా కులవృత్తులకు ఆర్థిక సహాయం అందజేశారని ఆయన గుర్తు చేశారు.

**రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు..**

రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, రైతు బంధు ఎకరానికి మొదటి ఏడాది పన్నేండు వేల నుంచి ఐదు సంవత్సరాల కాలంలో పదహారు వేలకు పెంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. రైతు బీమా పథకం ద్వార లక్ష మందికి పైగా రైతులు లబ్ధిపొందారని, 73వేల కోట్లు రైతు బంధు పథకం ద్వారా అందించారన్నారు.

**మహిళ సాధికారతే లక్ష్యంగా ముందుకు..**

రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకంతో పేద మహిళలకు మూడువేల గౌరవ భృతి ఇచ్చేందుకు మ్యానిఫెస్టోలో పేర్కొన్నారని, దేశంలో ఎక్కడ లేని విధంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. స్వశక్తి మహిళా గ్రూప్‌లకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి పంపిణీ చేశారని, గ్రేటర్‌లో లక్ష ఇండ్లు నిర్మాణం చేపట్టి 70వేల డబుల్‌బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారని ఆయన గుర్తు చేశారు. పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, గ్రేటర్ అదనంగా మరో లక్ష ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

**పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ కృషి**

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక వైద్యశాలలను ఏర్పాటు చేయడంతో పాటు 650 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. గ్రేటర్ పరిధిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారని, ఇప్పటి వరకు పది లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ బీమా గరిష్ట పరిమితిని కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకంతో రూ.15లక్షలకు పెంచి మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఐదు లక్షల జీవిత బీమా కల్పించేందుకు సీఎంకేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు.

**అసరా పెన్షన్‌తో చేయూత**

అసరా పెన్షన్‌తో అర్హులైన వారికి చేయూతనందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మూడు వేలు ఉన్న పెన్షన్ ప్రతి సంవత్సరం పెంచుతూ ఐదువేలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. అదే విధంగా దివ్యాంగులకు పెన్షన్ ఇటీవలే నాలుగు వేలకు పెంచారని ఆయన తెలిపారు.

**రేషన్‌పై సన్నబియ్యం..**

రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్‌పై సన్న బియ్యం అందించేందుకు అన్నపూర్ణ పథకంకు మ్యానిఫెస్టోతో సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని, దీంతో 93లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నదన్నారు. అదేవిధంగా నాలుగు వందలకే వంట గ్యాస్ అందించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా అగ్రవర్ణ పేదలకు గురుకులలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

## అన్ని రంగాల్లో ఉప్పల్ అభివృద్ధి

### బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు సీఎం కేసీఆర్ సుమారు 2వేల 5వందల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో వంద పడకల వైద్య శాల ఏర్పాటుతో పాటు డ్రైనేజీ, రహదారుల నిర్మాణం, మంచినీటి సమస్యలను పరిష్కరించేందుకు రూ.35కోట్ల నిధులు కేటాయించారని ఆయన గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని, ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కో సం కృషి చేయాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, జెర్రిపోతుల ప్ర భుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, గొల్లూరి అంజ య్య, గుండాల శ్రీనివాస్‌రెడ్డి, సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బేతాల బాల్‌రాజు, కాసం మహిపాల్ రెడ్డి, సుడుగు మహేందర్‌రెడ్డి, కుమారస్వామి, వేముల సంతోష్‌రెడ్డి, పీబీ చారి, నాగిళ్ల బాల్‌రెడ్డి, కనకరాజుగౌడ్, అరిటికాయల భాస్కర్, గోపు సదానంద్, నేమూరి మహేశ్‌గౌడ్, శేర్ మణెమ్మ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, మహ్మద్ బద్రుద్దీన్, రహీం, శోభారాణి, సారా అనిల్, గంప కృష్ణ, వినోద్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



నాచారంలో బీఆర్ఎస్ ప్రచారంలో మాట్లాడుతున్న పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

## గడప గడపకు బీఆర్ఎస్

### జోరుగా ఎన్నికల ప్రచారం..

ఉప్పల్, అక్టోబర్ 16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా నాచారంలో సోమవారం బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి..అన్నపూర్ణకాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీలలో తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, బీఆర్ఎస్ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

**చిలుకానగర్ సెంట్రింగ్ యూనియన్ మద్దతు..**

బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి చిలుకానగర్ సెంట్రింగ్ యూనియన్ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి బండారి విజయం కోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో శేఖర్, ఐలయ్య, శ్రీనివాస్, కృష్ణ, జగదీశ్, రాజు, అవినాష్, జనార్దన్, మధు, సురేశ్ పాల్గొన్నారు.



నాచారంలో అభ్యర్థికి మద్దతుగా నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, మహిళలు

**మల్లాపూర్ డివిజన్‌లో..**



మల్లాపూర్, అక్టోబర్ 16 : ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అ న్నారు. సోమవారం దత్తాత్రేయ నగర్, చాణక్యపురి కాలనీలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. బండారి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే.. ఉప్పల్‌లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన కాలనీవాసులకు వివరించారు.

**కాప్రా డివిజన్‌లో ..**

కాప్రా, అక్టోబర్ 16: కాప్రా డివిజన్‌లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సోమవారం డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో జరిగిన ప్రచారానికి డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ అన్ని వీధుల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వృద్ధులు, మహిళా ఓటర్లను ప్రత్యేకంగా మహిళా నాయకులు కలిసి ఓటు అభ్యర్థించారు. ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కే ఓటేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సుడుగు మహేందర్‌రెడ్డి, గిల్బర్ట్, నవీన్ గౌడ్, ఇంద్రయ్య పాల్గొన్నారు.



కాప్రా డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



రామంతాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

## బతుకమ్మ ఉత్సవాలు..

బతుకమ్మ సంబురాల్లో భాగంగా రామంతాపూర్, చర్లపల్లి, తదితర ప్రాంతాల్లో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు, యువతులు, విద్యార్థినులు ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను తెలియజేస్తూ పాటలు పాడారు. *– ఉప్పల్, అక్టోబర్ 16*



చర్లపల్లి చెరువు వద్ద ..



బీఆర్ఎస్ నేత కాసం వెంకటహరి కోడలు కాసం స్రవంతి నీట్ పరీక్షలో 288ర్యాంక్ వచ్చిన సందర్భంగా సోమవారం ఆమెను సన్మానించిన ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తదితరులు

## విశ్వకర్మ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం..

రామంతాపూర్, అక్టోబర్ 16 : రామంతాపూర్ శ్రీరామ కాలనీ విశ్వకర సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిరోజు రవిచారి, ప్రధాన కార్యదర్శిగా మల్యాల రఘుచారి, కోశాధికారిగా మంత్రిశ్రీనివాస్‌చారి లను ఎన్నుకున్నారు.